# అల్పాభివృద్ధి ఆర్థికవ్యవస్థ లక్షణాలు

అభివృద్ధి అర్థశాస్త్రంలో వెనుకబడిన దేశాలను వివిధ రకాలుగా పిలుస్తున్నారు. వీటిని అల్పాభివృద్ధి దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలు, తక్కువ ఆదాయం గల దేశాలు, మూడో ప్రపంచదేశాలు అని వివిధ పేర్లతో వ్యవహరిస్తున్నప్పటికీ.. ఐక్యరాజ్యసమితి ప్రచురణ మాత్రం వీటిని అభివృద్ధి చెందుతున్న దేశాలుగా వర్ణిస్తుంది. అల్పాభివృద్ధి దేశాలలో మరీ పేద దేశాలను నాలుగో ప్రపంచ దేశాలుగా పిలుస్తారు.

**నిర్వచనం :-** 'సింగర్ అభిప్రాయంలో అల్పాభివృద్ధి దేశం జిరాఫీ లాంటిది. దానిని వర్ణించడం కష్టం, కానీ చూడగానే గుర్తించవచ్చు''.

రాగ్నర్ నర్క్సే ప్రకారం 'అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే.. ఏ దేశాలైతే జనాభా, సహజ వనరులతో పోల్చినపుడు తక్కువ మూలధనాన్ని కలిగి ఉంటాయో వాటిని అల్పాభివృద్ధి దేశాలంటారు'.

'అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, పశ్చిమ ఐరోపా దేశాల వాస్తవిక తలసరి ఆదాయం కంటే ఏ ఆర్థిక వ్యవస్థ తలసరి ఆదాయం తక్కువగా ఉంటుందో వాటిని అల్పాభివృద్ధి దేశాలంటారు' అని ఐక్యరాజ్యసమితి గ్రూప్ నిపుణులు నిర్వచించారు.

ప్రపంచబ్యాంకు దేశాల తలసరి జీఎన్‌పీ ఆధారంగా ప్రపంచ బ్యాంకు దేశాలను అల్పాదాయ, మధ్యాదాయ, అధికాదాయ దేశాలుగా వర్గీకరించింది. ప్రపంచాభివృద్ధి నివేదిక (WDR) 2008 ప్రకారం...

**అల్పాదాయ దేశాలు :** $ 905 అంతకంటే తక్కువ తలసరి ఆదాయం ఉన్న దేశాలు

**మధ్యాదాయ దేశాలు :** $ 906 నుంచి $ 11,115 మధ్య ఆదాయం ఉన్న దేశాలు

**అధికాదాయ దేశాలు :** $ 11,116 అంతకంటే ఎక్కువ ఆదాయం ఉన్న దేశాలు

అల్ప, మధ్య ఆదాయం గల దేశాల రెండింటిని అభివృద్ధి చెందుతున్న దేశాలుగా పిలుస్తారు. ఇవి మొత్తం ప్రపంచ జనాభాలో 84 శాతం జనాభాతో ప్రపంచ జాతీయాదాయంలో కేవలం 23 శాతం ఆదాయాన్ని మాత్రమే పొందుతున్నాయి. అంటే ఎక్కువ మంది పేదలు ఈ దేశాలలోనే ఉన్నారు. అందుకే వీటిని ప్రపంచ మురికివాడలుగా ("Slums of the World Economy") 'కైరన్‌క్రాస్' అభివర్ణించారు. 2006నాటి ప్రపంచాభివృద్ధి నివేదిక ప్రకారం భారతదేశం 111 కోట్ల జనాభాను కలిగిఉంది. ఇది ప్రపంచ జనాభాలో 17 శాతం. ప్రపంచ ఆదాయంలో భారత్ వాటా కేవలం 1.9 శాతం. అంటే $ 820 తలసరి ఆదాయంతో భారతదేశం అల్పాదాయ దేశాల జాబితాలో చేరింది.

## అల్పాదాయ దేశ లక్షణాలు :

**ఎ) తక్కువ తలసరి ఆదాయం :** ఈ దేశాలలో తలసరి ఆదాయం తక్కువగా ఉంటుంది. వినిమయ రేటు ప్రకారం భారతదేశ తలసరి ఆదాయం 2008 ప్రపంచాభివృద్ధి నివేదికలో $ 820గా ఉంది. భారతదేశ తలసరి ఆదాయం కంటే అమెరికా తలసరి ఆదాయం 55 రెట్లు ఎక్కువ. కొనుగోలు శక్తి సమానత ప్రకారం (PPP) మన తలసరి ఆదాయం $ 3800. దీనిలో యూఎస్ఏ తలసరి ఆదాయం మనదేశం కంటే 12 రెట్లు ఎక్కువ.

**బి) ప్రాథమిక రంగ ప్రాధాన్యత :** ఈ దేశాలలో ఎక్కువమంది శ్రామికులు ప్రాథమిక రంగంపై ఆధారపడతారు. జాతీయాదాయానికి వ్యవసాయ రంగం నుంచి ఎక్కువ వాటా లభ్యమౌతుంది. 2005 నాటికి మన దేశంలో వ్యవసాయరంగంపై 58 శాతం మంది ఆధారపడగా, జాతీయాదాయం లో ఈ రంగం వాటా 19 శాతం.

**సి) అధిక జనాభా ఒత్తిడి :** ఈ దేశాలు జనాభా పరిణామ సిద్ధాంతంలో రెండో దశలో ఉంటాయి. అల్ప మరణరేటు, అధిక జననరేటు వల్ల జనాభా విపరీతంగా పెరుగుతుంది. 1921 నుంచి మన దేశం రెండో దశలో ప్రవేశించింది. 1991-2001 మధ్య మన దేశ దశాబ్ద జనాభా వృద్ధిరేటు 21.3 శాతం కాగా, సాంవత్సరిక వృద్ధిరేటు 1.93 శాతంగా ఉంది.

**డి) అధిక నిరుద్యోగిత, ప్రచ్ఛన్న నిరుద్యోగిత :** ఈ దేశాలలో నిరుద్యోగిత వ్యవస్థాపరమైంది, దీర్ఘకాలికమైంది. ఇది మూలధన కొరత వల్ల ఏర్పడుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా వ్యవసాయరంగంలో ప్రచ్ఛన్న నిరుద్యోగిత ఉంటుంది. ఒక రంగంలో అవసరమైన శ్రామికుల కంటే ఎక్కువమంది శ్రామికులు పనిచేస్తుంటే వారిని ప్రచ్ఛన్న నిరుద్యోగులు అంటారు. వీరిని పని నుంచి తొలగించినా మొత్తం ఉత్పత్తిలో మార్పు రాదు. అంటే వీరి ఉపాంత ఉత్పత్తి తక్కువగా లేదా శూన్యంగా లేదా రుణాత్మకంగా ఉంటుంది. ఈ ప్రచ్ఛన్న నిరుద్యోగులను నిజ పొదుపుగా వాడి.. ఆర్థికాభివృద్ధికి దోహదపడేటట్టు చేయవచ్చని రాగ్నర్ నర్క్సే పేర్కొన్నాడు. మన దేశంలో నిరుద్యోగిత రేటు 8.36 శాతంగా ఉందని NSSO 61వ రౌండ్‌లో అంచనా వేసింది.

## ప్రాక్టీస్ బిట్స్....

1. ఆర్థికాభివృద్ధి సాహిత్యంలో ద్వంద్వ ఆర్థిక వ్యవస్థ (Dual Economy) అనే భావన దేనికి చెందింది? (A.S.O. 2008)

   ఎ) వినియోగ వస్తువులు, మూలధన వస్తువుల రంగాలు కలసి ఉండటం

బి) పబ్లిక్ రంగం, ప్రైవేటు రంగం కలసి ఉండటం

సి) ఆధునిక, సాంప్రదాయ రంగాలు కలసి ఉండటం

డి) పైవేవీ కావు

2. ఆదాయ అసమానతలను రేఖాపటం ద్వారా చూపించేది? (A.S.O. 2008)

ఎ) ఎంజెల్ రేఖ బి) లారెంజ్ రేఖ

సి) పై రేఖా చిత్రం డి) ఓజివ్ రేఖ

3. ఆర్థిక వృద్ధి జరుగుతున్న ప్రక్రియలో కుజ్‌నెట్స్ ప్రకారం ఆదాయ అసమానతలు? (A.S.O. 2008)

ఎ) నిర్విరామంగా తగ్గుతాయి

బి) నిర్విరామంగా పెరుగుతుతాయి

సి) ప్రాథమిక దశలో తగ్గి తర్వాత పెరుగుతాయి

డి) ప్రాథమిక దశలో పెరిగి తర్వాత తగ్గుతాయి

4. భారతదేశంలో ప్రచ్ఛన్న నిరుద్యోగిత? (A.S.O. 2008)

ఎ) గ్రామాల్లో ఎక్కువ బి) పట్టణాల్లో ఎక్కువ

సి) పట్టణాలలో, నగరాలలో మాత్రమే

డి) నగరాలలో మాత్రమే

5. ప్రచ్ఛన్న నిరుద్యోగితకు సంబంధించి కింది వానిలో సరైనది ఏది?

1) ఇది నిక్షిప్త పొదుపునకు సంబంధించింది (పొటెన్షియల్ సేవింగ్)

2) శ్రమ ఉపాంత ఉత్పాదకత సున్నా లేదా చాలా తక్కువ

3) ఇది ఉమ్మడి కుటుంబ విధానం వల్ల కనిపిస్తుంది

4) గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా కన్పిస్తుంది

ఎ) 2,3 బి) 1,2,3,4 సి) 3,4 డి) 1,2,3

6. 1993లో పేదరికంపై నియమించిన నిపుణుల బృందం అధ్యక్షుడు?

ఎ) డి.టి. లకడావాలా బి) మిన్హాస్

సి) టెండూల్కర్ డి) భగవతి

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 | 6 |
|---|---|---|---|---|---|---|
| | C | B | D | A | B | A |

**ఇ) మూలధనం కొరత :** అల్పాభివృద్ధి దేశాల్లో ప్రజల తలసరి ఆదాయం తక్కువగా ఉండటం వల్ల పొదుపు స్థాయి కూడా తక్కువగా ఉంటుంది. దీంతో పెట్టుబడులు తగ్గి, అల్ప మూలధన కల్పనకు దారి తీస్తుంది. ధనవంతుల వద్ద అధిక ఆదాయం ఉన్నప్పటికీ, వారు ఆడంబరాలకు ఎక్కువగా ఖర్చుచేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పొదుపు పెట్టుబడులు మన దేశంలో పెరుగుతున్నాయి. 2006-07 సంవత్సరానికి CSO స్థూల దేశీయ పొదుపును 34.8 శాతంగా, స్థూల మూలధన కల్పనను 35.9 శాతంగా అంచనా వేసింది.

**ఎఫ్) ఆదాయ అసమానతలు :** అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే ఈ దేశాలలో ఆదాయ అసమానతలు ఎక్కువగా ఉంటాయి. ఆర్థికాభివృద్ధి ప్రారంభదశలో అసమానతలు పెరుగుతాయని, తర్వాత దశలో తగ్గుతాయని సైమన్ కుజ్నెట్స్ చెప్పాడు. దీన్ని రేఖాచిత్రంపై చూపిస్తే తిరగేసిన 'U' ఆకారం వస్తుందని, తిరగేసిన 'U' పరికల్పనను (Inverted 'U' Hypothesis) సైమన్ ప్రతిపాదించాడు. ఆదాయ, సంపద పంపిణీలో అసమానతలను గణించేం దుకు లాంజ్ వక్రరేఖను వాడతారు. ఆదాయ అసమానతల స్థాయిని 'గినీ' గుణకం ద్వారా కొలుస్తా రు. 'గినీ' గుణకం సున్నాకు, ఒకటికి మధ్యలో ఉంటుంది. సున్నా అనేది సంపూర్ణ సమానత్వాన్ని, ఒకటి అనేది సంపూర్ణ అసమానత్వాన్ని తెలుపుతుంది.

**జి) అల్ప సాంకేతిక పరిజ్ఞానం, అల్ప ఉత్పాదకత:** ఈ దేశాలలో మూలధన కొరత వల్ల అల్ప సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తారు. ఉత్పాదకత కూడా తక్కువగా ఉంటుంది.

**హెచ్) తక్కువ మానవాభివృద్ధి :** ఈ దేశాలు నిరక్షరాస్యత, అనారోగ్యం, పోషక పదార్థాలలేమి వంటి సమస్యలతో సతమతమవుతున్నాయి. ఇటువంటి దేశాల్లో మానవాభివృద్ధి తక్కువగా ఉంటుంది. 2007 మానవాభివృద్ధి నివేదికలో భారత్ 128వ ర్యాంకు పొందింది. 2001 నాటికి 46 శాతం పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు.

**ఐ) అధిక పేదరికం :** ఈ దేశాలలో సామూహిక పేదరికం కనిపిస్తుంది. NSSO 61వ రౌండ్ అంచనాలలో URP (Uniform Recall Period) ప్రకారం 28 శాతం, MRP (Mixed Recall Period) ప్రకారం 22 శాతం మన దేశంలో పేదరికం నమోదైంది. 'లకడా వాలా' ఫార్ములా ప్రకారం మన దేశంలో పేదరికాన్ని గణిస్తున్నారు.

**జె) ఆర్థిక ద్వంద్వత్వం :** ఆర్థిక వ్యవస్థలో అభివృద్ధి చెందిన, వెనకబడిన లక్షణాలు ఒకేసారి కనిపించటాన్ని ఆర్థిక ద్వంద్వత్వం అంటారు. ఇందులో ఆధునిక, సంప్రదాయక రంగాలు కలిసుంటాయి. సాంకేతిక ద్వంద్వత్వాన్ని 'బెంజిమన్ హిగ్గిన్స్', సామాజిక ద్వంద్వత్వాన్ని 'బొకే', విత్త ద్వంద్వత్వాన్ని 'మింట్' పేర్కొన్నారు. మన దేశంలో కూడా ఆర్థిక ద్వంద్వత్వం కనిపిస్తుంది.

పై లక్షణాలతో పాటు తక్కువ జీవన ప్రమాణస్థాయిని కలిగి ఉండటం, అభివృద్ధి చెందిన బ్యాంకింగ్ రంగం తక్కువగా ఉండటం, వనరుల అల్పవినియోగం, వ్యవస్థాపనా నైపుణ్యం తక్కువగా ఉండటం, విదేశీ వ్యాపారంలో ప్రాథమిక వస్తువులను ఎగుమతి చేయటం లాంటి లక్షణాలు అల్పాభివృద్ధి ఆర్థికవ్యవస్థలో కనిపిస్తున్నాయి.

## ప్రాక్టీస్ ప్రశ్నలు

1. ప్రపంచ బ్యాంకు రూపొందించే ప్రపంచ అభివృద్ధి నివేదిక (2008) ప్రకారం భారతదేశ తలసరి ఆదాయం (వినిమయ రేటులో) ఎంత?
   ఎ) $720 బి) $620 సి) $480 డి) $820
2. కింది వాటిలో దేనిని కొలవడానికి లారెంజ్ రేఖను ఉపయోగిస్తారు? (Dy E.O. 2008)
   ఎ) ఆదాయ పంపిణీ బి) దారిద్ర్యం
   సి) నిరుద్యోగిత డి) ఆహారపంపిణీ
3. భారతదేశంలో ప్రాథమిక రంగం అంటే ఏది? (Dy E.O. 2008)
   ఎ) పారిశ్రామిక రంగం బి) సేవల రంగం
   సి) వ్యవసాయ రంగం డి) పత్రికా రంగం
4. 'ప్రచ్ఛన్న నిరుద్యోగిత' అంటే?
   ఎ) ఉద్యోగం లేని వ్యక్తి
   బి) ఒక పనికి కావలసిన వారికన్నా ఎక్కువమంది పని చేయటం
   సి) స్త్రీలలో నిరుద్యోగిత
   డి) 60 సంవత్సరాలు, ఆపై ఉన్నవారిలో నిరుద్యోగిత
5. దేశాల అధిక, మధ్య, తక్కువ ఆదాయ ఆర్థిక వ్యవస్థల వర్గీకరణ దేని ఆధారంగా చేస్తారు?
   ఎ) జనాభా బి) జీఎన్పీ
   సి) విస్తీర్ణం డి) తలసరి జీఎన్పీ
6. ఆదాయ అసమానత విలోమీకరించే 'U' పరికల్పన ఎవరికి సంబంధించింది?

ఎ) విలియం సన్ బి) సైమన్ కుజ్నెట్స్
సి) హెచ్. చెనరీ డి) ఎ.కె. సేన్

7. వీటిలో ఏది అల్పస్థాయి అభివృద్ధి చెందిన దేశాల లక్షణం కాదు?
(Group2, 2005)
ఎ) అధిక జనాభా వృద్ధిరేటు బి) అధిక నిరుద్యోగిత
సి) అధిక పొదుపు ప్రవృత్తి డి) అధిక అక్షరాస్యత రేటు

8. సైమన్ కుజ్నెట్స్ ప్రకారం ఆర్థికవృద్ధి తొలి దశలలో?
ఎ) సాపేక్ష ఆదాయ అసమానత్వం తగ్గుతుంది
బి) సాపేక్ష ఆదాయ అసమానత్వం పెరుగుతుంది
సి) ఆదాయ అసమానత్వం మారకుండా స్థిరంగా ఉంటుంది
డి) ఆదాయ పంపిణీ 'U' ఆకారంలో ఉంటుంది

9. ఆధునిక రంగం, సంప్రదాయ రంగం కలిసి ఉండటాన్ని ఏమని అంటారు?
(Group2, 2000)
ఎ) ఆర్థిక స్వతంత్రత బి) ప్రైవేటు రంగం ప్రాముఖ్యత
సి) ఆర్థిక ద్వంద్వత్వం డి) పైవన్నీ

10. వ్యవసాయరంగంలో ప్రచ్ఛన్న నిరుద్యోగితకు గల కారణం?
ఎ) భూమిపై జనాభా ఒత్తిడి
బి) రుతుపవనాలపై వ్యవసాయం ఆధారపడటం
సి) జమిందారీ రూపుమాపడం
డి) వ్యవసాయరంగంలో కార్మిక సంఘాలు లేకపోవడం

11. 'గినీ' గుణకం దీనిని కొలుస్తుంది?
ఎ) ఆదాయ అసమానతలు బి) ప్రాంతీయ అసమానతలు
సి) సాంఘిక అసమానతలు డి) సాంకేతిక అసమానతలు

12. 'గినీ' గుణకం ఎక్కువ ఉంటే?
ఎ) అసమానత తక్కువ బి) అసమానత ఎక్కువ
సి) సంపూర్ణ అసమానత డి) పైవేవీ కావు

13. 'సాంకేతిక ద్వంద్వత్వం' అనే భావనను ఉపయోగించింది?
ఎ) బెంజిమన్ హిగ్గిన్స్ బి) జె. హెచ్. బొకె
సి) ఎ. లూయిస్ డి) ఆర్. రోడాన్

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | D | A | C | B | D | B | C | B | C | A | A | B | A |